# మానవత్వం బిల్లుమొత్తం

కొమరాజుగడ్డ రామచంద్రరావు




ఎదురుగుండా దీనంగా కూర్చున్న చంద్రపాదం మాట్లాడ్డం ముగించాడో లేదో ఆడిటరు లాల్ చాలా నిక్కచ్చిగా అన్నాడు.

"మీరు అలా ఆయుస్సు చూడాలనే వచ్చినట్లయితే నన్ను కలుసుకోవటం అనవసరం. మీ ఎకౌంట్స్ ఆఫీసర్లున్నారు— వాళ్ళతో మాట్లాడుకోండి— మాట్లాడించుకోండి.." యింకా యేమో అనబోతున్నాడు.

అప్పటివరకూ పెదాల చివర చిరునవ్వు నటిస్తున్న చంద్రపాదం ముఖం హఠాత్తుగా కంగారు పడుతుంది:

"అదికాదదికాదు. మనం మొన్న యీ బిల్లు విషయమంతా తర్జన భర్జన చేసి తేల్చుకొంటిమి. ఇప్పుడు మీ ఎ. ఓ. కేదయినా కొత్త సందేహాలు వచ్చినట్లయితే, మీరూ నేనూ వెళ్ళి ఆయనతో మాట్లాడి బిల్లు పాస్ చేయిద్దామని. అంతేకాని...." చెప్పులు నచ్చుతున్నాడు చంద్రపాదం.

"నేను పాస్ చేస్తానని చెబుతున్నానుగా."

"థాంక్స్."

చంద్రపాదం ముఖంలో మాత్రం నమ్మకం కలిగిన ఆధారాలేమీ లేదు.

నమ్మకం లేకపోతే సమ్మతించి యుండునారు కున్నాడనేది ప్రశ్న. సమ్మతించ కేం చేస్తాడు కనక?

అదీకాక, చంద్రపాదంలోని మానవుడు ఈమధ్య కొంచెం తప్పుకొన్నాడు. స్వతహాగా మానవుడే అవుగాక. మానవుడుగా తనకు వచ్చిన భావం వచ్చినట్లుగా చెప్పెయ్యటం మాత్రం అతడి మనసుకు ఒప్పదు. కొత్త భావాలు బనాయించి భిన్నమైన ముఖరిమలు వ్యక్తపరచి, ప్రవర్తించటం అతడికి అలవాటయింది. ఎక్కడచూసినా యెదురు దెబ్బలు తగలటంచేత క్రొత్త అలవాటు వచ్చేసింది. ఆ అలవాటిప్పుడు పాతయిపోయింది.

ప్రస్తుతం ... తన పని కోసరం యెదటివాణ్ణి సంతోషపెట్టాలని చూడటమే యీ దిగజారిపోయిన చంద్రపాదం కర్తవ్యం.

అందుకనే, "నేను పాసార్డరు వేయిస్తాగా" అనే భరోసా లోటి మానవుడు యిచ్చినప్పుడు ఆ మాటలో నమ్మకం లేకపోయినా "వూ, ఆ" అనలేదు ఆ వ్యధిత మానవుడు.

చంద్రపాదానికి పోయిన విధంగా మనుష్యత్వం లాల్‌కు పోలేదు. అతడింకా మనిషిగానే వున్నాడు. మనిషేమిటి—మనుషుల్లో నిక్కచ్చి మనిషి.

బిల్లు చూడంగానే అతడికి కలిగే బావాలన్నీ పక్షపాత రహితంగా కాగితం మీదకు ప్రసారం చేసి యెదటివాణ్ణి చిత్తు చెయ్యటానికి యిసుమంతయినా జంకని సుప్రసిద్ధ ఆడిటరు లాల్. ఆ తప్పు పట్టటంలో, ఆ త్రిప్పి వేయటంలో, ఆ వ్యాఖ్య చేయటంలో, ఆ ప్రసంగాలివ్వటంలో శభాస్ అనిపించుకున్నవాడు కావటంచేత ఎల్లాంటి వాళ్ళకైనా సమాధానం నొవ్వకుండా చెప్పగలడు. వాళ్ళచేతనే వాళ్ళ పొరపాట్లు చెప్పించి పంపించగల ధీమా, నిర్ణయమూనం అతడికి వున్నాయి.

ఆ వాకపక్యాన్ని ఆధారం చేసుకొని ప్రభుత్వ శ్రేయస్సు కోసరం బిల్లుల్ని ప్రత్యక్షర పరిశీలనం చేస్తుంటాడు లాల్. అటుడు ప్రభుత్వ సేవకుడుగా కాన్‌సెన్‌షన్ పర్చారు. అనుమానంలేదు.

ఐతే అతడికి ఒక విషయం మనోగమనంలో వుండదు. తన ముందున్న కాగితాల వెనక కొందరు మానవుల జీవితాలున్నాయని తన కలం చిందులు వక్రిస్తే ఆ మానవులు మధనపడిపోతారనీ అతడికి తెలీదు.

అతడి దృక్పథం భిన్నమయింది. ప్రభుత్వ పరమయింది. అతని వాదం యేమిటంటే "అసలు సందేహామే లేవదియ్యకపోతే కథే లేకుండాపోతుందే! లోతు పాతులెలా తెలుస్తాయి? పని చెయ్యటానికి గడుగట్టినంత కాలం కూడ రేపుకుక్కల్లా తగులొక్క

[illegible]
అను పైకొన్నాయి.

ఆఫీసులో చాలా సీట్లు ఖాళీగా వున్నాయి. సిబ్బంది పని చెయ్యటం అవుపడలేదు. చంద్రపాదం వూహిస్తున్నాడు. ఈపాటికి బిల్లు పాసయి చెక్కు సెక్షనుకు వెళ్ళిపోయి వుంటే ఎంత బాగుండును?

లాల్ ఎదటకు వెళ్ళాడు చంద్రపాదం. వచ్చిన పని ఫలాన అని చెప్పే దాకా ఆ విషయం గురించి మాట్లాడటం అలవాటులేని లాల్ చంద్రపాదాన్ని పలకరించకనే పోసు. ఐతే నిన్న అంత హంగామా అయింతరువాత "మీరు వచ్చిన పనేమిటండీ" అని అడక్కుండానే తరువాత కార్యక్రమాని కుపక్రమించాడు.

"మీరూ..." ఎదురుకుండా బల్ల మీద పుస్తకం చూపించి "అది యిల్లాతెండి" అన్నట్లు చంద్రపాదానికి సైగ చేశాడు.

చంద్రపాదం పుస్తకాన్ని తెచ్చియిచ్చాడు.

"ఇదుగోనండీ మీ బిల్లు." లాల్ చూపి అక్కడ పెట్టాడు.

"ఇంకా చెక్కు సెక్షనుకు పోలేదా?"

అదేం ప్రశ్నన్నట్లు చూశాడు లాల్. ఇదే మీ

మానవత్వం

# బిల్లు మొత్తం

బిల్లు అని చూపిస్తున్నప్పుడు చెక్కు సెక్షన్‌కు వెళ్ళలేదనే విషయం తెలుస్తూనే వున్నదిగా. అడగటం యెందుకు? అది మానవుడు చెయ్యాల్సిన పని కాదన్న అర్థం స్ఫురించిందా చూపులో.

"ఇప్పుడు పంపిస్తారా?"

"పంపించమనే యిచ్చేశాను."

"అలాగా" అన్నాడు గాని చంద్రపాదం, విషయం తనకు అర్థం కాలేదు. మళ్లీ తనే సంభాషణ మొదలుపెట్టాల్సి వస్తుందనుకొన్నాడు చంద్రపాదం. కాని,—

"మా యల్ డిసి వచ్చి తీసికొనిపోయి యిస్తాడు" అన్నాడు.

"ఏడీ అతను?"

"ఎక్కడకో వెళ్ళాడు. వస్తాడు లెండి."

"అరరె అది యెలాగయిన యిప్పుడే పంపితే బాగుండునండీ."

"ఐతే యేం చెయ్యమంటారూ?"

"ఎవరయినా ప్యూనుకిచ్చి.."

చిరునవ్వుతో హేళనాపూర్వకంగా చూశాడు ఆడిటరు.

"చూడండి. మీ అందరి ఆదుర్దాలు వాటి వెనక బాధలూ కూడ మానెత్తిన పెట్టుకొని పనులు చేయటం అది అసంభవమైన పనండి. మీ ఆదుర్దా మీది. మేము యెన్ని పనులని చేస్తాం? పైగా— ఆఫీసు పద్ధతి అనే దొకటుందంటారా లేదంటారా? ఎవరి విధి వాళ్ళు చెయ్యద్దూ? ఆబిల్లును యల్ డిసి తీసికొనిపోయి చెక్కు సెక్షన్‌లో యివ్వాలి. ప్యూను చేత చేయించే పనికాదది. అది చాలా బాధ్యతాయుతమైన పనండీ...."

చంద్రపాదం మనసులో అనుకొన్నాడు. "ఎంత బాధ్యతయితే మాత్రం ఆ బిల్లును అమాంతం మింగేస్తాడా ప్యూను?" కాని పైకి మాత్రం "అవు నవునని" హీనస్వరంతో అని వూరుకున్నాడు.

చంద్రపాదం బయటకు వెళ్ళాడు. అక్కడ నారాయణ యెదురుపడ్డాడు.

నారాయణ సంఘసేవకారి. ప్రభుత్వంలో అటెండరుగా జీవితం ప్రారంభించి తన అకుంఠిత దీక్షా పరతంత్రత చేతనే అసిస్టెంటు దాకా యెక్కి వచ్చాడు. చంద్రపాదం ఆఫీసులోనే అతడు కూడ పని చేసేది.

అతడు అంతకుముందే ఒక ప్రావిడెంటుఫండు ఏడ్వాన్సు తాలూకు బిల్లు బాపతు చెక్కు తీసుకొని క్యాషు చేసుకున్నాడట. ఆ బిల్లు పాస్ చేసిన ఎకౌంట్సాఫీసరును కలిసి ధన్యవాదాలు చెప్పుదామని వచ్చాడట.

నారాయణం చంద్రపాదం వచ్చిన పని విన్నాడు. చంద్రపాదం పరిస్థితికి మనసులోనే 'పాపం' అనుకున్నాడు. పైకి అంటే, చంద్రపాదం బాధపడతాడేమోనని. పైకి యిలా అన్నాడు.

"ఈ చెకింగ్ వాళ్ళు అదొక రకం మనస్తత్వాన్ని కలిగి వుంటారండి. ఆఫీసు డ్యూటీ పేరు చెప్పి మానవుడుగా చెయ్యాల్సిన డ్యూటీని మానేస్తుంటారు సార్."

చంద్రపాదం యేమీ అవలేదు.

నారాయణం ఇంకా అన్నాడు,—

"అందాకా యెందుకు సార్! ఉద్యోగాలిచ్చేటప్పుడు కూడ రెండు రెళ్లెంత,ఫలాని ఆఫీసరుకున్న అధికారమెంత అనే పరీక్షలే చేస్తారుగాని వీళ్లకు దయా దాక్షిణ్యాలెంతవరకున్నయ్యని అడగరు గదా సార్! అందుకనే వీళ్లిలా వుంటారు. మొన్న యీ లాల్ నా బిల్లు నిలాగే తిప్పేస్తే ఎకౌంట్సాఫీసర్ను కలిసి మాట్లాడి పాస్ చేయించి లాల్‌కు పంపించాను. కిక్కురు మనలేదు."

"అలాగా!!" చంద్రపాదం తాను ఎకౌంట్సాఫీసరును చూడకపోయినందుకు యిప్పుడు నాలుక కొరుక్కొంటున్నాడు. నారాయణం మాత్రం తను మాట్లాడ లేకపోయినాడా?.. ఇప్పుడు బాధపడేం లాభం అప్పుడు లాల్ యేమైనా అనుకుంటాడేమో నని వూరుకొని?

"రండి. వెళ్దాం" అన్నాడు నారాయణం.

ఇద్దరూ లాల్ దగ్గరకు వెళ్లారు.

ఆ పైలు అలాగే బల్ల మీద యేడుస్తూ వుండి


నెలకు రు. 700
సంపాదించండి
రు. 165/— విలువగల ఆల్‌వరల్డ్ నేషనల్ '67' ట్రాన్సిస్టర్‌లను భారీగా అమ్మి నెలకు రు. 700/— సంపాదించండి. వివరములకు మరియు సాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి.
VERMA & CO. (WAP)
P. B. 1222, Delhi—6.

రు. 700 సంపాదించండి
రు. 125 విలువగల ప్రపంచ ప్రఖ్యాత "ఒమీగా" ట్రాన్సిస్టర్ విరివిగా విక్రయించి, రు.700 సంపాదించుకొనండి.(ఈ ట్రాన్సిస్టర్లన్నియు జపానులో తయారైనవి) నేడే షరతులకు శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి.
REGENT RADIO CORPORATION,
23, Leadonpura, (WAP) New Delhi-5.

కర్షకులపాలిటి
కల్పవృక్షం





అలసిపోయిన పొలాలకు "క్రిషి పవర్ టిల్లర్" నవ్యశక్తినిచ్చి ఉత్పత్తిని పెంచుతుంది,
దున్నటం నుండి కుప్పనూర్పులవరకూ రైతుకు కుడిభుజంగా. పదిమంది పెట్టుగా తోడ్పడుతుంది..
క్రిషి పవర్ టిల్లర్
క్రిషిఇంజన్స్‌ప్రైవేట్‌లిమిటెడ్ సనత్‌నగర్. హైదరాబాద్-18.

టం చూశాడు చంద్రపాదం.—కాదు —ఫైలును వ్రాసి చంద్రపాదం మనసు లోతుల్లో రగలటం ఫైలు చూసింది.

చంద్రపాదం బ్రహ్మ కోణాలల్లో యెక్కడో ఆడిటర్ని నమిలి మింగేద్దామన్నంత కోపం రిక్కించింది. కాని సత్వగుణం పెంచుకోవాలని భగవద్గీత తను తెలుసుకొని వూరుకొన్నాడు.

నారాయణం తను బిల్లు క్యాషు చేసికొన్న విషయం లాల్‌కు చెప్పటం అయింతరవాత చంద్రపాదం తన బిల్లు సంగతి మళ్లీ ప్రస్తావించాడు.

లాల్ మూసలో పోసిన వుపన్యాసంలా మళ్లీ వెనకటి పదాలే పలికాడు.

చంద్రపాదం తన బాధలు కూడ కొన్ని యేకరువు పెట్టేడీసారి. లాల్ తల కూడికల వైపు తిప్పాడు.

నారాయణం హఠాత్తుగా అన్నాడు,—

"బిల్లు మొత్తం ఎంత సార్"

"నాల్గొందలపది" చంద్రపాదం సమాధానం.

"ఐతే యీ నాలుగొందలూ మీరు తీసుకోండి సార్" జేబులోంచి పైకం తీసి చంద్రపాదాని కిచ్చాడు.

"అదేమిటి?"

ఈ మాట చంద్రపాదం ఒక్కడి నోటి వెంటనే వచ్చిందన్న మాటే కాని, చంద్రపాదం ముఖం నుంచి, లాల్ ముఖం నుంచి కూడ ఆ ప్రశ్న అవుపడుతూనే వుంది.

నారాయణం చెప్పుకుపోతున్నాడు.

"ఇక మీ బిల్లు సంగతి. నేను రేపటికి అంటే సోమవారం 12 గంటలకు చెక్కు వ్రాయించి మీరు క్యాషు చేసుకొనేందుకు వీలుగా మీకు వచ్చేటట్లు నేను చేస్తాను."

మామూలుగా అయితే లాల్‌కు కోపమొచ్చే దేమో—కాని, యీ పర్మనెంటు ఆఫ్టెండరు తన సొంతసొమ్మును అయాచితంగా యింకొకడు వాడు కోటానికి సునాయాసంగా యిచ్చి వేయటంతో అలాంటి కోపమేమీ రాలేదు. కళ్లూ నోరూ ఒప్ప జెప్పి వూరుకుండిపోయాడు.

చంద్రపాదం పైకం పుచ్చుకొని కృతజ్ఞతను గుటకలు వేశాడు తృప్తిని కూడ కలిపి.

"నీ కిబ్బంది అవుతుందేమో గదా నారాయణా!"

"కానీండి సార్. నేను సోమవారం దాకా యీ డబ్బు వాడకుండానే వుంటాను సార్, సోమవారానికి మీ డబ్బు రానేవస్తుంది. జీతమనేది 13 తారీఖు దాకా రాకపోతే యెంత కష్టమవుతుంది సార్!!"

చంద్రపాదం నిట్టూర్చి "సోమవారానికైనా నాది అన్న డబ్బు వస్తుందా అని!" అన్నాడు. పాపం అతనికి ప్రపంచ సరళిలోనే నమ్మకం పోయింది.

"ఎందుకు రాదుసార్? బిల్లు ప్యాసయింది కదా!! లేకున్నా ఎ. ఒ. గారితోచెప్పి రిక్వెస్టు చేస్తాం సార్!" లాల్ వంక తిరిగి, "ఈ బిల్లు యిప్పుడు యిచ్చి పంపండి సార్ చెక్కు సెక్షనుకు. అక్కడ మా డియ్యెస్టు ఫ్రెండు ఒకడు, చాల మంచివాడున్నాడు. ఇలా బాధపడుతున్నారంటే ఐదునిముషాల్లో చెక్కు వ్రాసి సంతకం పెట్టించి యిచ్చేస్తాడు సార్."

చంద్రపాదం వంకకు తిరిగి, "మీరు పాపం చాల యిబ్బంది పడుతూ వుంటారు ముందర మీ ఇనిడి యెంక్ వ్యవహారాలు చూస్కోండి సార్."

ఒకప్రక్క మనుష్యత్వం యింకా నిలబెట్టుకొన్నా డనుకొన్న లాల్‌కూ, పోగొట్టుకొన్నాడనుకొన్న చంద్రపాదంకు కూడ యీ నారాయణనికి యింత వితరణ యెక్కడ నుంచి వచ్చిందో యెలా పంటబట్టి పోయిందో అర్థం కాలేదు. ఇలాంటి త్యాగం వాళ్లకై వాళ్లు యెన్నడూ చేయలేదు సరికదా, చేసి వుండ వచ్చుననేవూహ కూడ వాళ్లకు ఉదయించలేదెప్పుడూ. అందులో లాల్ చంద్రపాదం కూడ సమంలే. ఒకరి కొకరికి భేదం లేదు.

ఇద్దరూ నారాయణాన్నిచూచి ఆశ్చర్యపోయారు. చివరకు యిద్దరికీ జ్ఞాపకానికి వచ్చింది. నారాయణ ఆంజనేయోపాసకుడని. వెంటనే అనుకొన్నారు— ఇలాంటి మహత్తర గుణాలు ఆంజనేయస్వామి ప్రసాద మయ్యుండాలని.

ఒక మామూలు మనిషి నిర్వ్యాజంగా యితరునికి సహాయం అందులో ధన పూర్వకమయిన సహాయం చెయ్యటం యిద్దరినీ కదిలించి వేసింది. నోళ్లల్లో వూటలూరించి గుటకలు మింగింపజేసింది.

నారాయణ ఉదారహృదయాన్ని మాటల్లో మెచ్చుకోలేక, మెచ్చుకో కలిగినా అలా చెయ్యటం బహుశ యిష్టంలేక మెప్పుదలంతా కళ్లల్లో ఒలికి బోశారు.

నారాయణంఅన్నాడు "దానికేముంది సార్ తోటి మానవుడికా మాత్రం! ఇదే కాదు సార్. మీ ఎ. ఒ. గారితో యే విషయమైనా చెప్పాలంటే, ఆయనవల్ల మీకేదయినా ఉపకారం కావాలంటే చెప్పండి సార్ నేను చేస్తాను నేను చెప్పి తినా అంటే ఆయన తప్పక చేసి తీరుతారు సార్.."

లాల్ ఉత్కంఠతతో చూస్తున్నాడు. తనకు యేమయినా కావాలన్నా ఎ. ఒ.కు చెప్పగలడా!!

చంద్రపాదం నారాయణ భుజం మీద చెయ్యి వేసి, "పదండి నారాయణగారూ. మీరు చేసింది నిజంగా అసాధారణమైన సహాయం. భగవంతుడు నిజంగా.." వాళ్లింకా యేదో మాట్లాడుతూ కదులుతున్నారు.

లాల్‌కు యీ సంఘటన తలమున్కలుగా వుంది. ఇన్నాళ్లూ తన విధి తను నెరవేర్చుకొనటమే మహా ఘనంగా భావిస్తూ వచ్చాడు. గర్వపడ్డాడు కూడాను.

కాని యీ నాడు నారాయణ యాదృచ్ఛికంగా చేసిన యీ పనితో పోలిస్తే తను చేసిన బిల్లుల చెకింగ్ పని యెంతటిది? ఆ మాత్రానికి గర్వపడి పోవటం ఎంత పతనం అనాలి?

హఠాత్తుగా కదిలాడు సీటులోనుంచి, "ఏమండీ చంద్రపాదంగారూ!.... ఈ బిల్లు మీరే ఆ చెక్కు సెక్షన్‌లో యిచ్చేసి యీ పుస్తకం పంపించెయ్యమని అక్కడ వున్నాయనతో చెప్పండి. నారాయణగారికి తెలుసులెండి ఆ పుస్తకం యెవరి ద్వారా పంపాలో"

చంద్రపాదం యాంత్రికంగా పుస్తకం, బిల్లు తీసికొన్నాడు నోరు తెరుచుకొనే.

మనసులో అనుకొన్నాడు "ఇవాళ లాల్ మానవు డయ్యాడ"ని.

నారాయణ చంద్రపాదం చెక్ సెక్షను వైపుకు కదిలారు. లాల్ మనసు ఒక్కచోటే వుండి ఆలోచిస్తున్నది.

"తను అనేక బిల్లుల్ని, తప్పనిసరి అయినా కొట్టి పోయినా ముందు జాగ్రత్త అవసరమనే సూత్రం మీద త్రిప్పికొట్టాడు. నాటికి సంబంధించిన మనుష్యులు యెంతో యిబ్బంది పడివుంటారు. ఈ కాగితాల వెనక వున్నది మానవులనే చైతన్యమే తనకు వున్నట్లు లేదిన్నాళ్లనూ."

"తను ఎప్పటికి యీ అల్పుడైన నారాయణతో సమం కాగలడు? ఎప్పటికి అతని స్థితిని పొంద గలడు?"

మనసులో యేదో వెలితి మిగిలింది.

అతడు మామూలుగాడి నుండి మళ్లటాని కుద్యమించింది.

వెళ్తూ వెళ్తూ చంద్రపాదం తనలో గొణుక్కున్నాడు "బిల్లు మొత్తం నాకు యివాళే దక్కింది గని లాల్ మాత్రం మానవత్వాన్ని సంతరించుకొన్నాడు." అని.

"మానవత్వం ముందు బిల్లు మొత్తం యెంతటిది?"

ఇంకా ఆలోచిస్తూనే వున్నాడు చంద్రపాదం... నారాయణం అతడి తదేకాన్ని భంగం చెయ్యలేదు.


వచ్చే వారమే!

సంక్రాంతి ప్రత్యేక సంచిక

ఎన్నో కొత్త ఆకర్షణలు!

ఎక్కువ పేజీలు!